# దత్తాంశ నిర్వహణ - సాంఖ్యక శాస్త్రం

1. సాంఖ్యక శాస్త్ర పితామహుడు?

జ. సర్ రొనాల్డ్ ఎ ఫిషర్

2. Father of Statistics of India?

జ. పి.సి.మహలనోబిస్

3. సంఖ్యల రూపంలో ఇచ్చిన సమాచారాన్ని బొమ్మల రూపంలో చూపితే ఆ చిత్రాలను ఏమంటారు?

జ. పట చిత్రాలు

4. పట చిత్రాలకు మరో పేరు?

జ. పిక్టోగ్రాము

5. కమ్మీ చిత్రానికి మరో పేరు?

జ. దిమ్మ చిత్రాలు

6. వృత్త రేఖా చిత్రానికి మరో పేరు?

జ. చక్రీయ రేఖా చిత్రం, పై డయాగ్రమ్ లేదా కోణీయ రేఖా చిత్రం

7. ఓ అంశం విలువ సూచించే కోణం?

జ. $\frac{\text{అంశం విలువ}}{\text{మొత్తం విలువ}} \times 360^0$

8. సాంఖ్యక శాస్త్రంలోని ముఖ్యమైన రెండు పదాలు ?

జ. సేకరణ, వర్గీకరణ

9. స్టాటిస్టిక్ ఏ పదాల నుంచి ఉత్పన్నమైంది?

జ. స్టాటస్, స్టాటిస్టా

10. స్టాటిస్టిక్స్ అంటే?

జ. రాజ్యం

11. సేకరించిన దత్తాంశాన్ని ఉన్నది ఉన్నట్లుగా రాయడాన్నేమంటారు?

జ. ముడి దత్తాంశం లేదా అవర్గీకృత దత్తాంశం

SAKSHI

12. విలీన తరగతులకు ఉదాహరణ?

జ. 10–19, 20–29, 30–39....

13. మినహాయింపు తరగతులకు ఉదాహరణ?

జ. 10–20, 20–30, 30–40...

14. తరగతి అవధులు?

జ. ప్రతి తరగతి ఆద్యంతాలను ఆ తరగతి దిగువ అవధి, ఎగువ అవధి అని అంటారు.

15. తరగతి హద్దులు?

జ. ఓ తరగతి ఎగువ అవధి, తరువాత తరగతి దిగువ అవధుల సరాసరిని ఆ తరగతి ఎగువ హద్దు లేదా యధార్థ ఎగువ హద్దు అంటారు.

16. తరగతి అంతరం?

జ. ఓ తరగతి ఎగువ, దిగువ హద్దుల తేడాలను ఆ తరగతి అంతరం లేదా తరగతి అంతరం పొడవు అంటారు.

17. వ్యాప్తి?

జ. దత్తాంశంలో గరిష్ట, కనిష్ట విలువల భేదాన్ని ఆ దత్తాంశం వ్యాప్తి అంటారు.

18. కేంద్రీయ ప్రవృత్తి మానాల సంఖ్య?

జ. మూడు

19. అంకగణిత సగటు?

జ. $\bar{X} = \frac{\sum X}{N}$

20. విచలన పద్ధతి ద్వారా అంకగణితపు సగటు కనుక్కోవడానికి సూత్రం?

జ. $\bar{X} = A + \frac{\sum fu}{N} \times C$

21. వర్గీకృతం కాని దత్తాంశంలోని విలువలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాస్తే సరిగ్గా మధ్య విలువలను ఏమంటారు?

జ. మధ్యగతం

22. n బేసి సంఖ్య అయితే ఏ విలువ మధ్యగతం అవుతుంది?

జ. $\frac{n+1}{2}$ వ స్థానంలోని విలువ

23. n సరి సంఖ్య అయితే ఏ విలువ మధ్యగతం అవుతుంది?

జ. $\frac{n}{2}, \frac{n}{2}+1$ వ స్థానాల్లోని విలువల సగటు

24. వర్గీకృత దత్తాంశం మధ్యగతం?

జ. $$M = L + \left(\frac{\frac{N}{2} - F}{f}\right) \times C$$

25. ఏదైనా దత్తాంశంలో ఎక్కువ తరచుదనం ఉన్న విలువలను ఏమంటారు?

జ. బాహుళకం

26. పౌనఃపున్య విభాజ్యంలో బాహుళకం(Z)కు సూత్రం?

జ. $$Z = L + \left(\frac{\Delta_1}{\Delta_1 + \Delta_2}\right) \times C$$

27. అంకగణిత సగటు, మధ్యగత, బాహుళకాల మధ్య అనుభావిక సంబంధం?

జ. బాహుళకం= 3 × మధ్యగతం – 2 ×అంకమధ్యమం

28. ఓ దత్తాంశం సగటు 39, మధ్యగతం 38 అయితే బాహుళకం?

జ. 36

29. a + 2, a, a - 2 ల అంకమధ్యమం?

జ. a

30. 15, x, 14, 20, 32ల అంకగణిత సగటు 18 అయితే x విలువ?

జ. 9

31. 12, 0, 5, 36, 18, 48, 5 ల వ్యాప్తి?

జ. 48

32. 4, 5, 6, 8, 0, 9ల బాహుళకం?

జ. లేదు

33. ఓ కమ్మీ రేఖా చిత్రంలో స్కేలు 1సెం.మీ.= 500 మంది జనాభాను సూచిస్తే 3000 మంది జనాభాను సూచించే కమ్మీ పొడవు?

జ. 6 సెం.మీ.

34. 'ఆద్యంతాలు లేని సృష్టిని కొలవగలిగేది ఏ నాటికైనా సంఖ్యా శాస్త్రమే' అని ఎవరన్నారు?

జ. సోక్రటీస్

35. 1–8, 9–16, 17–24 తరగతులు ఉన్న పౌన్యఃపున్య విభాజన తరగతి అంతరం?

జ. 8

36. 1–10, 11–20, ... పౌనఃపున్య విభాజనం తరగతి అంతరంలో 1–10 తరగతి ఎగువ హద్దు?

జ. 10.5

37. ఓ పౌనఃపున్య విభాజనం తరగతి మధ్య విలువ 35, దిగువ హద్దు 30 అయితే ఎగువ హద్దు?

జ. 40

38. 1, 3, 5, 7, 9.... 99 ల సగటు?

జ. 50

39. 1, 3, 5, 7, 9... 99ల మధ్యగతం?

జ. 50

40. $\frac{2}{3}, \frac{5}{3}, \frac{1}{3}, \frac{5}{6}, \frac{1}{6}$ సగటు?

జ. 11/15

41. $\frac{3}{4}, \frac{1}{2}, \frac{2}{3}, \frac{1}{6}, \frac{7}{12}$ ల మధ్యగతం?

జ. 7/12

42. మొదటి n సహజ సంఖ్యల వ్యాప్తి?

జ. n-1

43. హిస్టోగ్రాములో దీర్ఘచతురస్రాల వెడల్పు దేన్ని తెలుపుతుంది?

జ. తరగతి అంతరాన్ని

44. 20 సంఖ్యల సగటు 17 అయితే ఆ సంఖ్యల మొత్తం?

జ. 340

45. 10 కారణాంకాల సగటు?

జ. 4.5

46. దత్తాంశంలోని అన్ని విలువలపై ఆధారపడి ఉండే కేంద్రీయ స్థానకొలత?

జ. సగటు

47. సోపాన చిత్రంలో ప్రతి దీర్ఘచతురస్రం మధ్య బిందువును తీసుకుని వరుసగా 'సరస' వక్రంగా కలుపగా ఏర్పడే పటం?

జ. పౌన:పున్యవక్రం

48. మొదటి 100 సహజ సంఖ్యల సరాసరి?

జ. 50.5

49. శీర్షిక చిత్రానికి ఏ భాగంలో ఉండాలి?

జ. పై భాగాన లేదా కింది భాగంలో

50. ఆరోహణ, అవరోహణ సంచిత పౌనఃపున్య వక్రాల ఖండన బిందువును ఏమంటారు?

జ. సగటు

51. 2–6, 8–12, 14–18... తరగతులు ఉన్న పౌనఃపున్య విభాజంలో 8–12 తరగతి మధ్య విలువ?

జ. 10

52. పౌనః పున్య విభాజన అంకగణిత సగటు?

| | | | | |
|---|---|---|---|---|
| x: | 1 | 2 | 3 | 4 |
| f: | 6 | 7 | 8 | 9 |

జ. 8/3

52. 'పై' గ్రాఫులో ఉండేవి?

జ. సెక్టర్లు

53. దత్తాంశం వ్యాప్తి 30, తరగతి అంతరం 4 అయితే తరగతుల సంఖ్య?

జ. 8

54. 10, 20, 15, 30, 35, 42 రాసుల మధ్యగతం?

జ. 25

55. మొదటి n సహజ సంఖ్యల అంకగణిత సగటు?

జ. $\frac{n+1}{2}$

56. దత్తాంశ రాసులు $x_1, x_2, \ldots x_n$ అయితే అంకమధ్యమం?

జ. $\frac{\sum x}{N}$

57. మొదటి n సహజ సంఖ్యల వర్గాల సగటు?

జ. $\frac{(n+1)(2n+1)}{6}$

58. 9, 11, 13, p, 18, 19 ల సగటు p అయితే p విలువ?

జ. 14

59. $\bar{X} = A + \frac{\sum f_i u_i}{N} \times C$ అనేది దేని సూత్రం?

జ. సగటు

60. –1, –1, 0, 2, 3, 5, 5, 6, 8, 10, 11 వాస్తవ ప్రవచనం?

జ. బాహుళకం = మధ్యగతం = 5

61. రేఖా చిత్రాలు గీయడంలో పాటించాల్సిన నియమాలు?

జ. శుభ్రత, స్కేలు, కచ్చితత్వం

62. 100 సంఖ్యల్లో 4 అంకె 20, 5 అంకె 40, 6 అంకె 30 సార్లు, మిగిలినవి పదులున్నాయి? వీటి అంకమధ్యమం?

జ. 5.6

63. 10 అంశాల సగటు 16.3 ఓ అంశం 23కి బదులుగా 32 అని తప్పుగా రాశారు. అయితే సరైన సగటు?

జ. 15.4

64. సోపాన చిత్రంలో ఓ దీర్ఘచతురస్రం వెడల్పు సూచించేది?

జ. తరగతి అంతరం

65. కోటి సహ సంబంధం గుణకం p సూత్రం?

జ. $P = 1 - \frac{6\sum d^2}{n(n^2-1)}$